APTEL/26/A4269

# అనంత సూర్య

www.ananthasurya.com తెలుగువార్త

ప్రచురణ : శ్రీ సత్యసాయి / అనంతపురం ఎడిటర్ : సి హరికృష్ణ శుక్రవారం 12, జూన్ 2026 సంపుటి: 01 సంచిక :16 పేజీలు : 04 వెల: 2-00/-

## కాంగ్రెస్ కీలక సంస్థాగత సమావేశం



2లో

- ఇందిరా భవన్‌లో చర్చలు
- పార్టీ బలోపేతంపై దృష్టి
- జాతీయ నాయకుల సమక్షంలో సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 11 : కాంగ్రెస్ పార్టీ సంస్థాగత వ్యవహారాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు న్యూఢిల్లీలోని ఇందిరా భవన్‌లో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున


2లో

## ఒమన్ తీం□లో భాం□ నౌకపై దాడి ఉద్రిక్తతలతో ఆందోళన

## నీతి ఆయోగ్ సమావేశంలో అమిత్ షా

2వ పేజీలో

- ప్రధానితో కీలక సమావేశం
- అభివృద్ధి లక్ష్యాలపై చర్చ
- వికసిత భారత్ దిశగా అడుగులు

న్యూఢిల్లీ, జూన్ 11 : కేంద్ర హోంమంత్రి అమిత్ షా నీతి ఆయోగ్ పాలక మండలి పద కొండవ సమావేశంలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలోదేశ అభివృద్ధి, భవిష్యత్




## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సి అందజేత



2లో

విజయవాడ అనంత సూర్య ప్రతినిధి : ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్ )ను గురువారం ఎన్డీఏ కార్యాలయంలో బీజేపీ మాజీ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, కేదారేశ్వరపేట బీజేపీ మండల అధ్యక్షుడు రుద్రపాటి వెంకటేష్ తో కలిసి అందజేశారు. 34 వ డివిజన్ ,ఆర్ సి యం చర్చ్ ప్రాంతంలో నివాసముంటున్న కే తనిష్క్ మూత్రనాళ సమస్య(హైపోస్పాడియాస్)తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆ చిన్నారికి మరింత మెరుగైన వైద్యం అందించాలని శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం

## డీఎస్సీపై జగన్ తీవ్ర ఆరోపణలు


2లో

- సీబీఐ విచారణ కోరుతూ..
- అక్రమాలపై విమర్శలు
- యువత భవిష్యత్తు ప్రశ్నార్థకం

అమరావతి, జూన్ 11 : ఆంధ్రప్రదేశ్ మెగా డీఎస్సీ పరీక్షలు, నియామకాల ప్రక్రియలో భారీ స్థాయిలో అవకతవకలు జరిగాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆరోపించారు. ఈ వ్యవహారంపై స్వతంత్ర దర్యాప్తు అవసరమని, కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ డీఎస్సీకి సంబంధించిన అంశాలు వెలుగులోకి వస్తున్న కొద్దీ పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారుతోందని పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వం లక్షలాది మంది నిరుద్యోగ యువత నమ్మకాన్ని దెబ్బతీసిందని జగన్ విమర్శించారు. ప్రతిభ ఆధారంగా ఉద్యోగాలు పొందాల్సిన అభ్యర్థులకు అన్యాయం జరిగిందని, నియామక ప్రక్రియలో పారదర్శకత కనిపించలేదని ఆరోపించారు. యువత ఆశలు, భవిష్యత్తు ముడిపడి ఉన్న పరీక్షల్లో కూడా అవినీతి, అక్రమాలు చోటుచేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ చర్యలను నేటి యువత నిశితంగా గమనిస్తోందని జగన్ అన్నారు. అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించే తరం ఇది



2లో

## భారత నైపుణ్యానికి ప్రపంచ గుర్తింపు

- విదేశాల్లో పెరుగుతున్న డిమాండ్
- అధిక వేతనాలతో అవకాశాలు

న్యూఢిల్లీ, జూన్ 11 : ప్రపంచవ్యాప్తంగా నైపుణ్యం కలిగిన ఉద్యోగుల కేంద్రంగా భారత్ వేగంగా ఎదుగుతోందని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అమెరికా నుంచి యూరప్ వరకు అనేక దేశాలు భారతీయ నిపుణులను నియమించుకోవడానికి ఆసక్తి చూపుతున్నాయి. నైపుణ్యంతో కూడిన ఉద్యోగుల నిర్వహణ సేవలను అందించే ఒక అంతర్జాతీయ సంస్థ విడుదల చేసిన నివేదికలో భారతీయుల ప్రతిభకు ప్రపంచ స్థాయిలో పెరుగుతున్న

## మంగళగిరి ఆలయ అభివృద్ధికి శ్రీకారం

- జీర్ణోద్ధరణ పనుల సమీక్ష
- పలు నిర్మాణాలకు ఆమోదం
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు

మంగళగిరి, జూన్ 11 : మంగళగిరి దిగువ సన్నిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్యలు చేపడుతోంది. ఆలయ జీర్ణోద్ధరణతో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు ఆలయంలో చేపట్టాల్సిన పనులపై విద్య, సమాచార సాంకేతిక శాఖల మంత్రి నారా లోకేశ్ ఉండవల్లి నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశంలో అధికారులు ఆలయ అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను సమగ్రంగా వివరించారు. ఆలయ చారిత్రక ప్రాధాన్యాన్ని కాపాడుతూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే విధంగా పనులను చేపట్టాలని మంత్రి సూచించినట్లు సమాచారం. ఆలయ నిర్మాణాల పునరుద్ధరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన ఆదేశించారు.చారిత్రక ప్రాముఖ్యత కలిగిన శ్రీకృష్ణదేవరాయ మండపం పునరుద్ధరణకు సమావేశంలో


2వ పేజీలో

### అమరావతి భూసేకరణపై

## గ్రామసభ

- నిడమర్రులో అవగాహన సమావేశం
- రైతులతో అధికారులు చర్చలు
- రాజధాని అభివృద్ధిపై వివరణ

అమరావతి, జూన్ 11 : ప్రజారాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా చేపడుతున్న భూసేకరణ కార్యక్రమాలపై నిడమర్రు గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో అధికారులు రైతులకు భూసేకరణ ప్రక్రియపై అవగాహన కల్పించారు.

## బీజేపీపై షర్మిల విమర్శలు

- కేంద్రంపై ప్రశ్నల వర్షం
- వైఫల్యాలపై జవాబు కోరుతూ..
- కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని వెల్లడి



2లో

అమరావతి, జూన్ 11 : కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు చేశారు. రాజ్యసభ సీటు అంశంపై భారతీయ జనతా పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తూ కేంద్ర ప్రభుత్వ పన్నెండేళ్ల పాలనలో జరిగిన వైఫల్యాలపై సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.రాజ్యసభ సీటు అనేది మాట ఇచ్చిన వారికి, తీసుకున్న

## బైక్ ర్యాలీకి అనుమతి వినతి

- ఎస్పీకి వినతిపత్రం
- వెన్నుపోటు దినం నిర్వహణ
- వైఎస్సార్ కాంగ్రెస్ సన్నాహాలు


2వ పేజీలో

అనంత సూర్య
తెలుగువార్త
శుక్రవారం 12 జూన్ 2026

# నీతి ఆయోగ్ సమావేశంలో అమిత్ షా

(మొదటి పేజీ తర్వాత)

లక్ష్యాలు, రాష్ట్రాల భాగస్వామ్యంపై విస్తృతంగా చర్చ జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ దేశ అభివృద్ధి దిశగా ప్రభుత్వ దృష్టిని కార్యరూపంలోకి తీసుకువెళ్లడంలో నీతి ఆయోగ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దేందుకు ఈ సంస్థ సమర్థవంతంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. భారత్ ప్రస్తుతం కేవలం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలతో పోటీ పడటమే కాకుండా అనేక రంగాల్లో ముందంజలో సాగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆర్థికాభివృద్ధి, మౌలిక సదుపాయాలు, సాంకేతిక పురోగతి, సంక్షేమ కార్యక్రమాల అమలులో దేశం వేగంగా ముందుకు సాగుతోందని వివరించారు. రెండు వేల నలభై ఏడు నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని చేరుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని అమిత్ షా తెలిపారు. ఈ లక్ష్య సాధనలో రాష్ట్ర ప్రభుత్వాలు, విధాన రూపకర్తలు, ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. నీతి ఆయోగ్ సమావేశంలో వివిధ రాష్ట్రాల అభివృద్ధి ప్రణాళికలు, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన, వ్యవసాయం, పారిశ్రామిక రంగాల పురోగతిపై చర్చ జరిగినట్లు సమాచారం. దేశాన్ని మరింత శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా సమావేశంలో పలు అంశాలు ప్రస్తావనకు వచ్చినట్లు వెల్లడైంది. భారత్‌ను సమగ్ర అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రపంచంలో అగ్రగామి దేశంగా నిలబెట్టడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అమిత్ షా స్పష్టం చేశారు. వికసిత భారత్ లక్ష్య సాధనకు అన్ని వర్గాలు కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# డీఎస్సీపై జగన్ తీవ్ర ఆరోపణలు

(మొదటి పేజీ తర్వాత)

యువత ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని సూచించారు. డీఎస్సీ నిర్వహణలో కీలకమైన బాధ్యతలను ఒకే అధికారి చేతిలో కేంద్రీకరించారని జగన్ ఆరోపించారు. కన్వీనర్ పాత్రను పక్కనపెట్టి ప్రశ్నపత్రాల రూపకల్పన, పరీక్షల నిర్వహణ బాధ్యతలను ఇతర అధికారులకు అప్పగించడం వల్ల అనేక అనుమానాలు తలెత్తాయని అన్నారు. ప్రశ్నపత్రాలు ఎంతమంది చేతుల్లోకి వెళ్లాయి, ఎంత మేరకు అక్రమాలు జరిగాయి అనే విషయాలు స్వతంత్ర విచారణ ద్వారానే బయటపడతాయని పేర్కొన్నారు. క్రీడా కోటా నియామకాల విషయంలో కూడా తీవ్ర అవకతవకలు జరిగాయని జగన్ ఆరోపించారు. కేవలం పాల్గొన్నట్లు ధ్రువపత్రాలు ఉన్న వారికి ఉద్యోగాలు కల్పించారని, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన కొందరు అభ్యర్థులు అవకాశాలు కోల్పోయారని పేర్కొన్నారు. అర్హత పరీక్షలు రాయకుండానే వందలాది మందికి ఉద్యోగాలు దక్కాయని ఆరోపిస్తూ దీనిపై కూడా పూర్తి స్థాయి విచారణ జరగాలని డిమాండ్ చేశారు. తమ ప్రభుత్వ హయాంలో నోటిఫికేషన్ విడుదల నుంచి నియామక పత్రాల పంపిణీ వరకు కేవలం నాలుగు నెలల్లో లక్షా ముప్పై వేల ఉద్యోగాలను పారదర్శకంగా భర్తీ చేశామని జగన్ గుర్తుచేశారు. డీఎస్సీ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ బాధ్యత వహించాలని అన్నారు. ఈ అంశంపై నిష్పాక్షిక దర్యాప్తు జరిగితేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని, అందుకే సీబీఐ విచారణ కోరుతున్నామని స్పష్టం చేశారు. అలాగే జూన్ 12న నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల్లో ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# అమరావతి భూసేకరణపై గ్రామసభ

(మొదటి పేజీ తర్వాత)

గ్రామసభకు అదనపు కమిషనర్లు భార్గవ్ తేజ, కొల్లాబత్తుల కార్తీక్ హాజరై భూసేకరణకు సంబంధించిన విధివిధానాలను వివరించారు. భూసేకరణ ప్రక్రియలో రైతుల హక్కులు, ప్రభుత్వ విధానాలు, అమలు చర్యలపై సమగ్ర సమాచారం అందించారు. ఈ సందర్భంగా రైతులు, గ్రామస్తులతో అధికారులు ప్రత్యక్షంగా చర్చించారు. భూసేకరణకు సంబంధించిన సందేహాలు, అభిప్రాయాలను తెలుసుకుని వాటిపై వివరణ ఇచ్చారు. రాజధాని నిర్మాణంలో స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అధికారులు పేర్కొన్నారు. అమరావతి అభివృద్ధి ప్రణాళికలో భాగంగా చేపడుతున్న మౌలిక సదుపాయాల కల్పన, పట్టణ నిర్మాణ కార్యక్రమాలు, భవిష్యత్ అభివృద్ధి అవకాశాలపై కూడా గ్రామసభలో చర్చ జరిగింది. రాజధాని ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని ప్రక్రియలు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. భూసేకరణకు సంబంధించిన ప్రతి అంశాన్ని గ్రామస్థాయిలో ప్రజలకు వివరించేందుకు ఇలాంటి సమావేశాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. రాజధాని అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్తుల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాలను కూడా అధికారులు నమోదు చేసుకున్నారు. అమరావతి నిర్మాణం రాష్ట్ర అభివృద్ధికి కీలకమని, ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

# అమరావతికి మరో విద్యా దిగ్గజం

(మొదటి పేజీ తర్వాత)

బుధవారం జరిగిన ఒప్పంద కార్యక్రమంలో రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ తరఫున జాయింట్ డైరెక్టర్ జుబిన్ రాయ్, విద్యాసంస్థ తరఫున దేశీయ విభాగం డైరెక్టర్ రాజీవ్ కౌల్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందంతో అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా సంస్థ ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఈ ప్రాజెక్టు కోసం తుళ్లూరు మండలంలోని శాఖమూరు గ్రామ పరిధిలో నాలుగు ఎకరాల భూమిని కేటాయించారు. ఆధునిక మౌలిక సదుపాయాలు, అత్యాధునిక బోధనా విధానాలు, ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలతో కూడిన పాఠశాల ప్రాంగణాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. అమరావతి, పరిసర ప్రాంతాల విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాల విద్య అందుబాటులోకి రావడంతో పాటు ఉన్నత విద్య కోసం ఇతర నగరాలపై ఆధారపడే పరిస్థితి తగ్గుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక విద్య, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఈ విద్యాసంస్థ దోహదపడనుంది. విద్యా రంగంలో పెట్టుబడులు పెరగడం ద్వారా అమరావతి అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని అధికారులు పేర్కొన్నారు. విద్యాసంస్థ నిర్మాణం, నిర్వహణ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరగనున్నాయి. రాజధానిలో ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తుండగా, గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రవేశం అమరావతిని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగుగా భావిస్తున్నారు. రాజధాని ప్రాంతంలో విద్యా మౌలిక వసతుల విస్తరణకు ఇది కొత్త ఊపునిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# మంగళగిరి ఆలయ అభివృద్ధికి శ్రీకారం

(మొదటి పేజీ తర్వాత)

కాలక్రమేణా దెబ్బతిన్న నిర్మాణాలను సంప్రదాయ శైలిలో పునర్నిర్మించి ఆలయ వైభవాన్ని మరింత పెంచేలా చర్యలు చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తయితే ఆలయ సౌందర్యం మరింత ఆకర్షణీయంగా మారనుంది. అలాగే యాగశాల, గంట మండపం పునర్నిర్మాణానికి కూడా మంత్రి ఆమోదం తెలిపారు. భక్తుల ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అనువుగా ఉండే విధంగా ఆధునిక సదుపాయాలతో ఈ నిర్మాణాలను అభివృద్ధి చేయాలని అధికారులు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు మంత్రి సానుకూలంగా స్పందించారు. దేవాలయానికి వచ్చే వాహనాల నిర్వహణను దృష్టిలో ఉంచుకుని నూతన వాహనశాల నిర్మాణానికి కూడా సమావేశంలో ఆమోదం లభించింది. పెరుగుతున్న భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అధికారులు తెలిపారు. మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఆలయ అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శన ఏర్పాట్లు కల్పించడంతో పాటు క్షేత్ర ఆధ్యాత్మిక వైభవం మరింత పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బైక్ ర్యాలీకి అనుమతి వినతి

(మొదటి పేజీ తర్వాత)

అమలాపురం, జూన్ 11 : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తూ జూన్ 12న నిర్వహించనున్న నిరసన కార్యక్రమాలకు సంబంధించి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసు అధికారులను కలిశారు. అమలాపురంలో నిర్వహించనున్న బైక్ ర్యాలీకి అనుమతి కోరుతూ జిల్లా పోలీసు అధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, అమలాపురం పార్లమెంట్ సమన్వయకర్త పినిపే విశ్వరూప్, అమలాపురం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు జిల్లా పోలీసు అధికారిని కలిసి ర్యాలీ నిర్వహణకు సంబంధించిన వివరాలను అందజేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, ప్రజల ఆశలను వమ్ము చేసిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలకు ఆ విషయాలను గుర్తు చేసేందుకు జూన్ 12ను వెన్నుపోటు దినంగా నిర్వహించాలని పార్టీ నిర్ణయించినట్లు నాయకులు తెలిపారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు, ఎన్నికల హామీల అమలు అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు వెల్లడించారు. శాంతియుతంగా కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, వంటెద్దు వెంకన్నాయుడు, రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి ఉంద్రు వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు సంసాని నాని, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, జిల్లా యువజన విభాగం కార్యదర్శి విత్తనాల మూర్తి తదితరులు పాల్గొన్నారు. జూన్ 12న నిర్వహించనున్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు నాయకులు పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలు అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ఒమన్ తీరంలో భారత నౌకపై దాడి ఉద్రిక్తతలతో ఆందోళన

(మొదటి పేజీ తర్వాత)

న్యూఢిల్లీ, జూన్ 11 : ఒమన్ తీరంలో భారతీయ నావికులు ప్రయాణిస్తున్న వాణిజ్య నౌక ఎంటీ జల్వీర్‌పై దాడి జరిగినట్లు సమాచారం వెలువడింది. ఒమన్‌లోని షినాస్ నౌకాశ్రయం సమీపంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు ప్రాథమిక వివరాలు సూచిస్తున్నాయి. నౌకలో ఇరవై మందికిపైగా భారతీయ నావికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఘటన అనంతరం నౌక నుంచి భారీగా నల్లటి పొగలు ఎగసిపడుతున్న దృశ్యాలు వెలుగులోకి రావడంతో ఆందోళన నెలకొంది. ఘటనపై స్పందించిన ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం, ఎంటీ జల్వీర్‌కు సంబంధించిన పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపింది. స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పూర్తి సమాచారం సేకరిస్తున్నామని వెల్లడించింది. ప్రస్తుతం దాడి స్వరూపం, నౌకకు జరిగిన నష్టం, సిబ్బంది పరిస్థితిపై అధికారిక వివరాలు ఇంకా వెలువడలేదు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ నౌకపై డ్రోన్ లేదా క్షిపణి దాడి జరిగి ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ లేదు. ఇటీవల హోర్ముజ్ జలసంధి పరిసర ప్రాంతాల్లో వరుసగా వాణిజ్య నౌకలపై దాడులు జరుగుతుండటంతో అంతర్జాతీయ నౌకాయాన రంగంలో భద్రతా ఆందోళనలు పెరుగుతున్నాయి. అమెరికా, ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య కొనసాగుతున్న ఘర్షణల నేపథ్యంలో గల్ఫ్ ప్రాంతంలో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి. ఈ ఉద్రిక్తతల ప్రభావం కీలక సముద్ర వాణిజ్య మార్గాలపై పడుతోంది. హోర్ముజ్ జలసంధి ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలక మార్గంగా ఉండటంతో అక్కడి ప్రతి ఘటన అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఇటీవలే ఒమన్ తీరంలో భారతీయ నావికులు ఉన్న మరికొన్ని నౌకలు కూడా దాడులకు గురైన ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం నౌకాయాన భద్రతపై ప్రత్యేక దృష్టి సారించింది. ఎంటీ జల్వీర్ ఘటనలో సిబ్బంది క్షేమంగా ఉన్నారా లేదా అనే అంశంపై అధికారిక సమాచారం కోసం వారి కుటుంబ సభ్యులు ఆందోళనగా ఎదురుచూస్తున్నారు.

# కాంగ్రెస్ కీలక సంస్థాగత సమావేశం

(మొదటి పేజీ తర్వాత)

ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ హాజరయ్యారు. దేశవ్యాప్తంగా పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడం, సంస్థాగత వ్యవస్థను సమర్థవంతంగా తీర్చిదిద్దడం, రాబోయే రాజకీయ కార్యక్రమాలపై కార్యాచరణ రూపొందించడం వంటి అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు, వివిధ రాష్ట్రాల వ్యవహారాల ఇన్‌చార్జ్‌లు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు. రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి, సంస్థాగత నిర్మాణం, సభ్యత్వ విస్తరణ, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యక్రమాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. ప్రజలకు మరింత చేరువయ్యేలా పార్టీ కార్యక్రమాలను రూపొందించాల్సిన అవసరాన్ని నాయకత్వం ప్రస్తావించినట్లు తెలిసింది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ యంత్రాంగాన్ని బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కూడా చర్చ జరిగింది. దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలు, వివిధ రాష్ట్రాల్లో పార్టీ నిర్వహిస్తున్న ఉద్యమాలు, భవిష్యత్ వ్యూహాలపై నాయకులు సమీక్ష నిర్వహించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నాయకత్వం సూచించినట్లు సమాచారం. సంస్థాగతంగా మరింత బలపడటంతో పాటు ప్రజా సమస్యలపై పోరాటాలను ఉద్ధృతం చేయాలనే లక్ష్యంతో ఈ సమావేశం నిర్వహించినట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు అవసరమైన మార్గదర్శకాలు సమావేశంలో చర్చించినట్లు వెల్లడించారు.

# బీజేపీపై షర్మిల విమర్శలు

(మొదటి పేజీ తర్వాత)

.కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన పన్నెండు ప్రధాన అంశాలపై చర్చకు సిద్ధమా అని కేంద్ర ప్రభుత్వాన్ని షర్మిల ప్రశ్నించారు. నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరగడం, నిరుద్యోగ సమస్య, పరీక్షా పత్రాల లీకేజీలు, మహిళలపై జరుగుతున్న నేరాల వంటి అంశాలపై ప్రజలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశ ఆర్థిక పరిస్థితిపై కూడా ఆమె విమర్శలు గుప్పించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న భారీ అప్పులు ఎక్కడ ఖర్చు చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. దేశ ఆర్థికాభివృద్ధిపై గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం రూపాయి విలువ క్షీణతపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రైతుల సమస్యలపై కూడా షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ రైతుల ఆత్మహత్యలు ఎందుకు కొనసాగుతున్నాయో వివరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సవాళ్లకు సమర్థవంతమైన పరిష్కారాలు చూపడంలో కేంద్రం విఫలమైందని ఆరోపించారు. విభజన రాజకీయాలపై కూడా భారతీయ జనతా పార్టీని ఆమె విమర్శించారు. మత, సామాజిక విభేదాలను రెచ్చగొట్టే రాజకీయాలు దేశానికి మంచివి కావని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ లక్ష్యమని, రాష్ట్ర అభివృద్ధి కోసం తమ పార్టీ అంకితభావంతో పనిచేస్తుందని, ప్రజా ఉద్యమాల తరఫున తమ పోరాటం కొనసాగుతుందని షర్మిల స్పష్టం చేశారు.

# మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సి అందజేత

(మొదటి పేజీ తర్వాత)

వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 2 లక్షల 54 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు.. త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ ను అందజేయడంతో చిన్నారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా ప్రత్యేక పూజలు



విజయవాడ అనంత సూర్య ప్రతినిధి : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా బుధవారం చిట్టినగర్ మండల అధ్యక్షులు దేవిన హరి ప్రసాద్ అధ్యక్షతన చిట్టినగర్ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి



గుడిలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి భారతీ-య జనతా పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించరు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అడ్డూరి శ్రీరామ్ తో పాటు భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బలివాడ శివకుమార్ పట్నాయక్, దుర్గ గుడి ట్రస్ట్ బోర్డు ధర్మకర్త అవ్వరు బుల్లబ్బాయి, హాజరయ్యారు, తొలిత శ్రీ మహాలక్ష్మి అమ్మవారి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 12 సంవత్సరాలు కాలములో పేద బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా అనేక రకాల పథకాలను తీసుకొచ్చి న ప్రధానమంత్రి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని తెలిపారు, సంక్షేమ పథకాలే కాకుండా ప్రజలకు కరోనా టైం లో వ్యాక్స్ గాని అలాగే దేశ రక్షణ బాధ్యతగా మన సరిహద్దుల గోడలను రక్షణ కల్పించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు, ఎయిమ్స్ హాస్పిటల్ ద్వారా ఎంతో మందికి అతి తక్కువ ఫీజుతో వైద్యం అందించే ఘనత నరేంద్ర మోడీ కి దక్కుతుందని ఈ సందర్భంగా తెలిపారు, ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి పైలా సురేష్ మహంతిపురం మండల అధ్యక్షురాలు పగిడి పల్లి రాజేశ్వరి, గంగుల శ్రీను, రాజగిరి సత్యనారాయణ, పైల హేమ్ కుమార్, నాని, ఈ హనుమంతరావు యువమోర్చా మహిళ సెక్రెటరీ జీరి జ్యోతిర్మయి, కోసూరి షణ్ముఖ కుమార్, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు..

## ప్రయాణికుల ఇబ్బందులను తొలగించిన ఖాకీలు!





బుట్టాయిగూడెం అనంత సూర్య ప్రతినిధి : మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో బుధవారం రాత్రి కురిసిన భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి జనజీవనం స్తంభించింది. గాలుల ధాటికి రహదారుల ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడటంతో రాత్రి వేళల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న బుట్టాయిగూడెం ఎస్సై పి చెన్నారావు తన సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు. గురువారం ఉదయం చెట్లు విరిగిపడిన ప్రాంతాలను పరిశీలించి, జేసీబీ సాయంతో రోడ్డుపై అడ్డంగా పడి ఉన్న వృక్షాలను, కొమ్మలను స్వయంగా దగ్గరుండి తొలగించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. అదేవిధంగా బూసరాజుపల్లి సత్యసాయిబాబా వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న వంతెనపై వర్షపు నీరు చేరి ఇబ్బందిగా ఉండడంతో, అది గమనించిన పోలీసులు వంతెనపై నిలిచిన నీరు సులభంగా కిందకు వెళ్లేలా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసి నీటిని మళ్లించారు. వెంటనే స్పందించి రోడ్డును క్లియర్ చేసిన బుట్టాయిగూడెం ఎస్సై చెన్నారావును, వారి సిబ్బందిని స్థానిక ప్రజలు, వాహనదారులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యాశాఖ అదనపు డైరెక్టర్ సుబ్బారెడ్డి ఆదేశం



అనంతపురం, జూన్ 11 అనంత సూర్య: జిల్లాల పునర్విభజన అనంతరం ఉపాధ్యాయుల కేటాయింపు ప్రక్రియ దృష్ట్యా సీనియారిటీ జాబితాలను ఎలాంటి జాప్యం లేకుండా సిద్ధం చేయాలని విద్యాశాఖ అదనపు డైరెక్టర్ సుబ్బారెడ్డి ఆదేశించారు. అమరావతి నుంచి గురువారం అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వెబ్‌ఎక్స్ సమీక్షలో ఆయన జిల్లాల వారీగా సీనియారిటీ జాబితాల పురోగతిపై ఆరా తీశారు. అనంతపురం జిల్లాకు సంబంధించిన సమగ్ర వివరాలను సిద్ధం చేసినట్లు ఏడీ-1 మునీర్ ఖాన్ వివరించగా, అదనపు డైరెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల కేటాయింపు ప్రక్రియతో పాటు ఇతర పరిపాలనా అంశాలపై సమీక్ష నిర్వహించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయ సూపరింటెండెంట్లు ఆదినారాయణ, జగదీశ్, లక్ష్మీనారాయణ, ఐటీ విభాగం ఇన్‌చార్జి చంద్రశేఖర్ రెడ్డి, నోడల్ అధికారి రాంప్రసాద్, కార్యాలయ సిబ్బంది వంశీ, చక్రి, సూర్య పాల్గొన్నారు.

# అనంత నగరం మొత్తం ఖాళీ ప్రదేశాలలో మొక్కలను నాటండి ప్రముఖ పర్యావరణ వేత్త రాజయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు

అనంతపురం జూన్ 11 అనంత సూర్య : అనంతపురం.. నగరంలో గల కాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి పెంచాలని కమిషనర్. జస్వంత్ రావు ని కోరారు. ఎండాకాలంలో నగరంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల జీవించుటకు కష్టంగా మార-ుతోందని అదేవిధంగా వాతావరణ కాలుష్యం పెరిగిపోతోందని వారు గుర్తు చేశారు. అంతేకాకుండా నియమ నిబంధనల ప్రకారం నగరానికి రాబడిన ఆదాయంలో 15 నుండి 20 శాతం మొక్కలు నాటించి , పార్కులు అభివృద్ధి చేసి నగర ప్రజలకు కావాల్సిన ఆక్సిజన్ టెంపరేచర్ బ్యాలెన్స్ అలాగే వాతావరణ కాలుష్యం నుంచి విముక్తి కలిగించే విధంగా అమలు చేయాలని వారు కోరారు ఇప్పటికే గతంలో గల అధికారులు అలసత్వం వహించడం వల్ల నగరంలో ఉష్ణోగ్రతలు పెరిగిపోయాయని ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే నియమాలను ఉల్లంఘించి నగర ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేస్తామని వారికి తెలియజేశారు. ఇప్పటికైనా ప్రకృతిని పరిరక్షించడానికి శ్రద్ధ చూపాలని భాస్కర్ నాయుడు కోరారు.



# జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**రాప్తాడు మండలం బొమ్మేపర్తి క్రాస్ 'బ్లాక్ స్పాట్'ను పరిశీలించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఐపీఎస్**

అనంతపురం జూన్ 11 అనంత సూర్య : జాతీయ రహదారి-44 పై రోడ్డు ప్రమాదాలు జరుగకుండా రోడ్డు ప్రమాదాల నియంత్రణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ పి.జగదీష్, ఐపీఎస్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఈరోజు జిల్లా ఎస్పీ రాప్తాడు మండలం బొమ్మేపర్తి క్రాస్ వద్ద గల జాతీయ రహదారి 'బ్లాక్ స్పాట్' (ప్రమాదకర ప్రాంతం)ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ




సందర్శనలో ఎస్పీ ప్రమాదాలు జరగడానికి గల కారణాలను, అక్కడి రోడ్డు మార్గాల పరిస్థితిని నిశితంగా పరిశీలించారు. భవిష్యత్తులో ఇక్కడ ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా వాహనదారుల భద్రత కోసం తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ వెంట అనంతపురం రూరల్ డీఎస్పీ టి.శ్రీనివాసులు, రాప్తాడు సి.ఐ వెంకటేశులు మరియు ఇతర పోలీస్ సిబ్బంది వెళ్లారు.

# ముదిగుబ్బ శాఖా గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



ముదిగుబ్బ, జూన్ 11 అనంత సూర్య: శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ ప్రభుత్వ శాఖా గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ ఎ. శ్యాంప్రసాద్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని వసతులు, పుస్తకాల లభ్యత, పాఠకుల హాజరు, రికార్డుల నిర్వహణ, దినపత్రికల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన కేంద్రాలని, విద్యార్థులు, నిరుద్యోగ యువత వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన ప్రామాణిక పోటీ పరీక్షల పుస్తకాలు, కరెంట్ అఫైర్స్ మెటీరియల్, మ్యాగజైన్‌లను అందుబాటులో ఉంచాలని గ్రంథాలయ అధికారులను ఆదేశించారు. పుస్తకాలను భద్రంగా నిర్వహిస్తూ రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, గ్రంథాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి తాగునీరు సహా కనీస వసతులు కల్పించాలని సూచించారు. ఈ తనిఖీలో తహసీల్దార్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీవో హాజీవలి, రెవెన్యూ అధికారులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం: గన్నవరం టౌన్ టిడిపి అధ్యక్షులు జాస్తి శ్రీధర్.ఓటర్ల జాబితా సవరణపై గన్నవరం టీడీపీ కార్యాలయంలో ప్రత్యేకసమావేశం






గన్నవరం అనంత సూర్య ప్రతినిధి : బీఎల్ఓలతో సమన్వయం పెంచాలని సూచన. బూత్ స్థాయిలో అప్రమత్తంగా పనిచేయాలని పార్టీ పిలుపు. గన్నవరం ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ( సర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అప్రవ-ుత్తంగా పనిచేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. గన్నవరంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఓటర్ల నమోదు, సవరణలు, మార్పులు, చేర్పులపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి గన్నవరం టౌన్ టీడీపీ అధ్యక్షులు జాస్తి శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాస్తి శ్రీధర్ మాట్లాడుతూ దాదాపు రెండు దశాబ్దాల తర్వాత జరుగుతున్న సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పార్టీ శ్రేణులు అత్యంత బాధ్యతతో తీసుకోవాలని సూచించారు. కొత్తగా 18 సంవత్సరాలు నిండిన యువతను గుర్తించి ఓటర్ల జాబితాలో చేర్చాలని, నివాస ప్రాంతాలు మారిన వారి వివరాలను సకాలంలో సవరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గన్నవరం, విజయవాడ రూ-రల్ ప్రాంతాల్లో జనాభా మార్పులు అధికంగా ఉ-ంటాయని, ప్రతి బూత్ పరిధిలో బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ ఒక్క అర్హుడి ఓటు కూడా మిస్ కాకుండా చూడాలని తెలిపారు. ఓటు హక్కు నమోదు అనేది కేవలం ఎన్నికల ప్రక్రియ కాదని, ప్రజాస్వామ్య పరిరక్షణకు సంబంధించిన బాధ్యత అని పేర్కొన్నారు. యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, డిజిటల్ విధానాలను వినియోగిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరిని జాబితాలో చేర్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. త్వరలో మండల, క్లస్టర్ స్థాయిల్లో కార్యకర్తలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో గన్నవరం మండల టిడిపి ప్రధాన కార్యదర్శి బోడపాటి రవి కుమార్, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షురాలు కంభంపాటి లక్ష్మీ, జిల్లా టీడీపీ కార్యదర్శి జొన్నలగడ్డ సుధాకర్, క్లస్టర్ ఇంచార్జులు తంగిరాల శ్రీనివాసరావు, అన్నే హరికృష్ణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మోదుగుమూడి సత్యనారాయణ, మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు బుస్సే సరిత, జాస్తి రేణుక, తిరువీధి నరేష్, మండల టిడిపి నాయకులు జాస్తి మురళి, కొండేటి వెంకటేశ్వరరావు, కొండపావులూరు పి.ఏ.సి.ఎస్ అధ్యక్షులు మల్లారెడ్డి కిషోర్, రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి కొసరాజు సాయిరాం, సీనియర్ టీడీపీ నాయకులు దేవినేని సులోచన, ఆళ్ల దమయంతి, అన్నే జ్యోతిలక్ష్మి, జాస్తి తాతారావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే యూనిట్, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లో విద్య ఐటీ మానవ వనరుల శాఖను అభినందించిన -ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు

విజయవాడ అనంత సూర్య ప్రతినిధి: విద్య ఐ.టి. మానవ వనరుల శాఖ మంత్రివర్యులు నారా లోకేశ్, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేసీనేని శివనాద్ (చిన్ని) . మాజీ ఎమ్మెల్సీ, జాతియ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బుద్ధ వెంకన్న తెలుగుదేశం రాష్ట్ర బీసీ నాయకులు గుర్రం వెంకటేశ్వరావు (కొండ) సారథ్యంలో, 46వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు: పోతినేడి లోకేష్, ప్రధాన కార్యదర్శి: ధనాల శ్రీనివాస్, ప్రతి నెల రెండవ సర్(ప్రతి వాటర్ తో అనుసంధానం- ప్రతి బూతులో విజయం) నిర్వహించే డివిజన్ తెలుగుదేశం పార్టీ సమావేశం. జరిగింది. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ వడ్డెర కార్పొరేషన్ చైర్మన్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎంపీ కేశినేని శివనాథ్ ( చిన్ని) కార్యాలయం కార్యదర్శి , వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పాల మాధవ్ , 46,47,వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ వివికె నరసింహారావు గారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ( బి ఎల్ ఎ ) ఇంచార్జ్ ది టి ప్రభుదాస్. తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు, కోకన్వీనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# యోగా మన జీవితంలో భాగం కావాలి











ఇబ్రహీంపట్నం అనంత సూర్య ప్రతినిధి: మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు. ఇబ్రహీంపట్నంలో 'యోగాంధ్ర' కార్యక్రమం. పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం , జేసీ,అధికారులు. ఆకట్టుకున్న యోగ సాధకుల అమరావతి లోగో ప్రదర్శన. ఇబ్రహీంపట్నం. యోగాతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాట్ కృష్ణానదీ తీరాన పవిత్ర సంగంమం వద్ద జరిగిన 'యోగాంధ్ర' కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు , జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ , ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం , జేసీ, అధికారులు, పాల్గొన్నారు. ప్రాథమిక సాధన, పాదహస్తాసనం, త్రికోణాసనం, కఠినసాధన, పశ్చిమోత్తాసనం, తాడసనం, చక్రాసనం పలు ఆసనాలను సాధన చేశారు. యోగ సాధకుల రాజధాని అమరావతి లోగోను ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ ఒత్తిడి, గుండెపోటు, షుగర్ వంటి జీవనశైలి వ్యాధులను నియంత్రించడానికి యోగా ఎంతో అవసరమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతికి, జీవన విధానానికి యోగా ప్రతీక అని, శాస్త్రీయంగా ఇది నిరూపితమైందన్నారు. యోగాసనాల ద్వారా అనారోగ్యాలు, మానసిక సమస్యలకు దూరంగా ఉఒడొచ్చని సూచించారు. ఈ నెల 7 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర అవగాహనా కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారీ కార్యక్రమానికి సన్నాహకంగా ఈ ప్రచార కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. 'ఆరోగ్యకరమైన వృద్ధాప్యం కోసం యోగా' అనే థీమ్‌తో ప్రచార ప్రణాళికను ప్రభుత్వం రూపొందించిందని వివరించారు. జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీలు, ఇతర శాఖల సమన్వయంతో కార్యాచరణ కోసం ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ నెల 21న అమరావతిలో జరిగే భారీ యోగా వేడుకలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం వహిస్తారని తెలిపారు. ప్రధాని మోదీ యోగాను అంతర్జాతీయ క్యాలెండర్‌లోకి ఎక్కించి ప్రపంచానికి పరిచయం చేశారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే యోగాంధ్ర కార్యక్రమం అన్నారు. ప్రతి ఇంట్లో, ప్రతి వ్యక్తి రోజూ కనీసం అరగంట యోగా చేయాలని ఎమ్మెల్యే సూచించారు. దార్శనికులు, ప్రపంచంలో అత్యంత శక్తివంత నాయకులు మోడీ , చంద్రబాబు రోజూ యోగా చేయబట్టే ఆరోగ్యంగా, చురుగ్గా వుంటున్నారని అన్నారు. యోగా వల్ల శారీరక, మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఏకాగ్రత పెరుగుతుందని వివరించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి యోగాను అలవర్చుకోవాలని కోరారు. పాఠశాల స్థాయి నుంచే యోగాపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు కలెక్టర్ లక్ష్మీశ స్వయంగా యోగాసనాలు వేసి అందరికీ స్ఫూర్తినిచ్చారు. యోగాంధ్రను విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, యోగా సాధకులు, ప్రజలు పాల్గొన్నారు.

## యష్వితకు ఆలిండియా ర్యాంక్ దివిసీమకు గర్వకారణం

అవనిగడ్డ అనంత సూర్య ప్రతినిధి : ఐఐటీలో ఆలిండియా ర్యాంక్ సాధించిన



యష్విత దివిసీమకు గర్వకారణం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రామానికి చెందిన ఐఐటీ జేఈఈ అడ్వాన్స్ -2026 ఆలిండియా ఓపెన్ కేటగిరీ 489వ ర్యాంకర్ తుంగల యష్వితను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించారు. యష్వితను వెన్నంటి నడిపి అఖిల భారత స్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ సాధించేలా ప్రోత్సహించిన ఆమె తల్లిదండ్రులు కోడూరు మండలం లింగారెడ్డిపాలెం జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ - మోపిదేవి మండలం కే.కొత్తపాలెం జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయిని వసుంధర దేవిలను అభినందించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, మత్తి రాజీవ్ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై అప్రమత్తంగా ఉండాలి–మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు





మైలవరం అనంత సూర్య ప్రతినిధి : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్.ఐ.ఆర్ - సర్ కార్యక్రమంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా వ్యవహరించాలని మైలవరం ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. మైలవరంలో శ్రీ వెంకటేశ్వర



కళ్యాణమండపంలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సులో ఆయన కూటమి శ్రేణులకు ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం నమోదు చేయబడిన ఓట్లను సుమారు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి సమగ్రంగా, అత్యంత సూక్ష్మంగా పరిశీలించే ప్రక్రియనే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) అని వివరించారు. సాధారణంగా ప్రతి ఎన్నికల సమయంలో కొత్త ఓట్లను చేర్చడం, మరణించిన లేదా అర్హత కోల్పోయిన వారి ఓట్లను తొలగించడం జరుగుతుందని, అయితే ప్రస్తుతం చేపడుతున్న ఎస్.ఐ.ఆర్ కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రక్రియ అని తెలిపారు. 2002లో ఒకసారి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహించారని, మళ్లీ 24 ఏళ్ల తర్వాత 2026లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు పేర్కొన్నారు. 2002కు ముందు నమోదైన ఓట్లను మినహాయించి, 2002 తర్వాత నమోదైన అన్ని ఓట్లను ఎన్నికల సంఘం క్షుణ్ణంగా పరిశీలిస్తోందన్నారు. ఆ కాలంలో నమోదైన ఓటర్లు తమ వివరాలను ధ్రువీకరించుకొని, మ్యాపింగ్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాల్సి ఉంటుందని చెప్పారు. ఈ నెల 14వ తేదీ నుంచి జూలై 14వ తేదీ వరకు సర్వేనిర్వహించబడుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు ఇంటింటికీ వచ్చి ఓటర్ల వివరాలను ధ్రువీకరిస్తారని, ఆ సమయంలో కుటుంబ సభ్యుల ఓట్లను నిర్ధారించి సర్వే పత్రాలపై సంతకాలు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యులు ఎక్కడ ఉన్నప్పటికీ కుటుంబ పెద్ద ధ్రువీకరణ తప్పనిసరి అని వివరించారు. ఈ ప్రక్రియలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బి.ఎల్.ఓలు)తో పాటు రాజకీయ పార్టీలు నియమించే బూత్ లెవల్ ఏజెంట్లు (బి.ఎల్.ఏలు) కూడా పాల్గొంటారని తెలిపారు. బి.ఎల్.ఓలను ఎన్నికల సంఘం నియమిస్తే, బి.ఎల్.ఏలను ఆయా రాజకీయ పార్టీలు నియమిస్తాయని చెప్పారు. మ్యాపింగ్ ప్రక్రియ అత్యంత జాగ్రత్తగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకవేళ నిర్లక్ష్యంగా మ్యాపింగ్ చేయించుకోకుండా వదిలేస్తే, జూలై 14 తర్వాత ఓటు హక్కును తిరిగి పొందేందుకు సంక్లిష్టమైన ప్రక్రియను



అనుసరించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇందుకోసం ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల ధ్రువపత్రాల్లో ఒకదాన్ని సమర్పించి, నిర్ణీత సమయంలో మ్యాపింగ్ ఎందుకు జరగలేదో వివరణ ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. రాబోయే ఎన్నికలపై ఈ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రతి ఓటరు తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు అప్రమత్తంగా ఉండాలని, ఇంటింటా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు. సదస్సులో కూటమి నాయకులు, కార్యకర్తలు, బూత్ స్థాయి ప్రతినిధులు, కూటమి శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండేళ్ల ఎన్డీఏ పాలనలో రాష్ట్రంలో సమగ్రాభివృద్ధి



**-అభివృద్ధికి ప్రతీక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.**

విజయవాడ అనంత సూర్య ప్రతినిధి: అన్న ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంతోనే రాష్ట్రంలో సంక్షేమానికి నాంది. వాడపల్లి సమావేశంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు. రెండేళ్ల ఎన్డీఏ పాలనలో రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధించిందని, అభివృద్ధికి ప్రతీకగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతిని పొందారని, తెలుగు ప్రజలందరూ అన్నగా పిలుచుకునే మహనీయుడు ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలనకు పునాది పడిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆత్రేయపురం మండలం వాడపల్లి కళ్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత రెండేళ్ల ఎన్డీఏ పాలనలో కొత్తపేట నియోజకవర్గ స్థాయిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. లొల్లలాకుల పునర్నిర్మాణం, వాడపల్లి దేవస్థానం అభివృద్ధి, గ్రామ, గ్రామాన రహదారులు,డ్రైనేజీల నిర్మాణం, దేవరపల్లి లో ఎం ఎస్ ఎం ఈ పారిశ్రామిక వాడ అభివృద్ధి, డ్రాగన్ పడవల పోటీలతో టూరిజం అభివృద్ధి, నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు తదితర అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. లొల్లలాకుల పునర్నిర్మాణం, వాడపల్లి దేవస్థానం అభివృద్ధి, గ్రామ, గ్రామాన రహదారులు,డ్రైనేజీల నిర్మాణం, దేవరపల్లి లో ఎం ఎస్ ఎం ఈ పారిశ్రామిక వాడ అభివృద్ధి, డ్రాగన్ పడవల పోటీలతో టూరిజం అభివృద్ధి, నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు తదితర అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రత పింఛన్లు, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు పథకం, అన్నదాత సుఖీభవ, మెగా డీఎస్సీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అందిస్తున్న చేయూత మొదలైన సంక్షేమ పథకాల గురించి వివరించి, లబ్ధిదారుల అనుభవాలను తెలుసుకున్నారు. ఇటు సంక్షేమం, అటు అభివృద్ధిలో మరింత ముందుకు వెళ్తామన్నారు.

# శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో ఘనంగా నిర్వహించిన వీడ్కోలు వేడుకలు



అనంతపురం జూన్ 11 అనంత సూర్య : అనంతపురం పట్టణంలో వున్న శ్రీ కృష్ణ దేవరాయ ఉద్యాన కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎన్. నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో వీడ్కోలు వేడుకలు నిన్న మరియు నేడు రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిలు గా శ్రీ బాలాజీ విద్యాసంస్థల సెక్రటరీమరియు కరెస్పాండంట్ డాక్టర్. పల్లె రఘునాథ రెడ్డి

శ్రీ బాలాజీ విద్యా సంస్థల డీన్ డాక్టర్. వై. సంతోష్ కుమార్ రెడ్డి వీరంతా కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా విచ్చేశారు. మొట్టమొదటిగా ఈ కార్యక్రమంలో శ్రీమతి. పల్లె ఉమ చిత్రపటానికి పూలదండ వేసి స్మరించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా కళాశాలలో బి. ఎస్సి హార్టికల్చర్ (హానర్స్ ) మూడవ సంవత్సరము చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు కలసి కళాశాల నుండి నాలుగు సంవత్సరాలు కోర్స్ పూర్తి చేసుకోని బయటకు వెళుతున్న విద్యార్థిని విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. తరవాత అతిధులు మాట్లాడుతూ హార్టికల్చర్ కోర్స్ కి మంచి డిమాండ్ ఉందని కావున ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండి బాగా కష్టపడి చదివి జాతి రత్నాలు గా మంచి పేరు ప్రాక్యతలు తెచ్చుకోవాలని విద్యార్థులుకి తెలియజేశారు. అంతేగాక ర

రాష్ట్రములో అగ్రికల్చర్ కంటే హార్టికల్చర్ పంటలే రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు. కావున అగ్రికల్చర్ కంటే హార్టికల్చర్ కోర్స్ కి ఎక్కువ డిమాండ్ ఉందని వారు తెలియజేశారు. కావున ఇక్కడ చదివే ప్రతి విద్యార్థి హార్టికల్చర్ కోర్స్ లో బాగా జ్ఞానం ని సంపాదించుకొని రైతులకు చేదోడు వాడొదుగా వుండి భవిష్యత్తులో శాస్త్రవేత్తలు అయి రైతులకు సూచనలు సలహాలు ఇస్తూ తల్లిదండ్రులు కి మరియు ఈ కళాశాల కి మంచి పేరు ప్రాఖ్యతలు తీసుకొని రావాలని కార్యక్రమంకి విచ్చేసిన అతిథులు అంతా తెలియజేశారు. అంతేగాక సీనియర్ విద్యార్థులు వారి అనుభవాలు అందరితో పంచుకొంటూ చాలా బాధపడ్డారు.

ఉపన్యాసం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు డాన్సతో అదరగోడుతూ అందరిని ఉర్రుతలు ఊగించారు. దాదాపు ఈ కార్యక్రమాలు తెల్లవారు జామున 1 గంట వరకు జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమల్లో బోధన, బోధనేతర సిబ్బందితో పాటుగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్ ను కలిసిన నీరజ, తుమ్మల సూరి



అనంతపురం, జూన్ 11 అనంత సూర్య : అనంతపురం మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్, న్యాయవాది నీరజ, ఆమె భర్త తుమ్మల సూరిలు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గురువారం తాడేపల్లిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనంతపురం నియోజకవర్గంలో వైసీపీ బలోపేతానికి కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో వైసీపీ గెలుపే ధ్యేయంగా పని చేయాలని అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచించినట్లు వారు తెలిపారు.

Editor, Published and Owned by C Hari Krishna, Published from D.no 1-3-780, Rajaka Nagar, Anantapur - 515001, Printed from NALIVELI EXPRESS PRINTERS Hno. 1-1A9T-10, Main Road, Pattikonda, Kurnool 518380, EDITOR : C HARI KRISHNA" Mobile number: 9182495405